పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# గుడిలో తాచుపాము హల్ చల్

**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 8** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలో శివకేశవాలయాల మధ్యలో ఉన్న శ్రీ కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర పుత్ర శక్తి గణపతి ఆలయంలో గత రెండు రోజులుగా రెండు విష్ణు పాదాలు ఉన్న గోధుమ త్రాచు తిష్ట వేసి హాల్ చల్ చేసింది. రెండు రోజుల అయిన ఆలయం నుండి త్రాచు పాము వెళ్ళక పోవడంతో ఆలయ కమిటీ రాజమండ్రి కి చెందిన ప్రముఖ స్నేక్ కాచ్చర్ రాజమండ్రి మాధవ్ కు తెలియజేయగా అతను వచ్చి సుమారు రెండు గంటల ప్రయత్నించి మంగళవారం రాత్రి 11 గంటలకు చాకచక్యంగా పట్టుకుని అటవీ ప్రాంతంలో విడిచిపెట్టారని ఆలయ కమిటీ చైర్మెన్ చింతా సూర్య చంద్ర రావు స్థానిక విలేఖర్లకు తెలిపారు.



# పన్ను చెల్లించకపోతే తాగునీరు

# కనెక్షన్లు తొలగించాలి





## మున్సిపల్ కమిషనర్లకు స్పష్టం చేసిన జిల్లా కలెక్టర్

**కాకినాడ.పెన్ పవర్ జనవరి 8 :** పట్టణ ప్రాంతాల్లో రెడ్ నోటీస్ జారీ చేసిన పన్నుదారులు ఈనెల 20 నాటికి పన్ను చెల్లించకపోతే ఆయా గృహాలకు ఉన్న తాగునీరు కనెక్షన్లు తొలగించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.గత డిసెంబర్ నెలలో రాష్ట్ర ప్రభుత్వం విజయవాడలో అన్ని జిల్లాల కలెక్టర్లకు నిర్వహించిన సమీక్షలో భాగంగా సూచించిన వివిధ అంశాలపై బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ షణ్మోహన్..కాకినాడ నగర పాలక సంస్థ కమిషనర్ భావన, జిల్లాలోని ఇతర మున్సిపల్ కమిషనర్లతో సమీక్ష నిర్వహించారు. మున్సిపల్ ప్రాంతాల్లో ఇంటింటి తడి - పొడి చెత్త సేకరణ, నూతన కుళాయి కనెక్షన్లు, లెగిసి వేస్ట్ తొలగింపు, కుక్కలకు సంతాన ఉత్పత్తిని నిరోధించే ఆపరేషన్లు, గృహాల్లో వాడిన నీరును శుద్ధిచేసి తిరిగి ఉపయోగించేందుకు అవసరమైన ప్రణాళికలు, పన్నుల సేకరణ, పట్టణ ప్రాంతాల్లోని రహదారులకు గుంతలు పూడ్చడం వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ కమిషనర్లతో చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని మున్సిపాలిటీ ప్రాంతాలు పరిశుభ్ర వాతావరణం ఉండేలా నిరంతరంగా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. ఇంటింటా తడి-పొడి చత్తల సేకరణ ప్రక్రియను మరింత మెరుగుగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ప్రధానంగా అన్ని మున్సిపాలిటీలలో నిర్దేశించిన గడువులోపు పన్నుల సేకరణపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.ఆస్తి పన్ను చెల్లించని వారికి ఇప్పటికే రెడ్ నోటీస్ జారీ చేయడం జరిగిందన్నారు. ఈ రెడ్ నోటీస్ జారీ చేసిన పన్ను దారులు ఈనెల 20 నాటికి పన్ను చెల్లించకపోతే ఆయా గృహాలకు ఉన్న తాగునీరు కనెక్షన్లు తొలగించాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు.పట్టణ ప్రాంతాల్లో ఎప్పటినుంచో పేరుకుపోయిన లెగసి వేస్ట్ ను వెంటనే తొలగించాలన్నారు.కుక్కలు వృద్ధి చెందకుండా సంతాన ఉత్పత్తిని నిరోధించేందుకు అవసరమైన ఆపరేషన్ల ప్రక్రియ వేగవంతం చేయాలన్నారు.గృహ సముదాయాల్లో నిత్యం వాడే నీరు శుద్ధి చేసి తిరిగి వినియోగించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు.పట్టణ ప్రాంతాల్లో ఉన్న రహదారుల గుంతలను పూడ్చడం వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కమిషనర్లను ఆదేశించారు.

సమావేశంలో ఎంహెచ్వో డా.డి. పృథ్వి చరణ్, ఏలేశ్వరం, పిఠాపురం, గొల్లప్రోలు, తుని, పెద్దాపురం, సామర్లకోట మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.





## "పెన్ పవర్" వాస్తవాలను అందించే వారధిలా పనిచేయాలి...

అనపర్తి,పెన్ పవర్,జనవరి 8. రోజుకో రీతిగా సంవత్సరానికో తీరుగా పాఠక లోకానికి చేరువవుతున్న " పెన్ పవర్ " దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా పనిచేయాలని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. బుధవారం బిక్కవోలు మండలం బలబద్రపురం గ్రామంలో ఎమ్మెస్సార్ ఫంక్షన్ హాల్ లో "పెన్ పవర్" క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలకు గొంతుకై నిలవాల్సిన పత్రికలు కొన్ని రాజకీయ పార్టీల పట్ల కరపత్రికలై దివిటీలు పడుతున్నాయని అటువంటి బాటకు పెన్ పవర్ వెళ్లకుండా నిజమైన వార్తలను ప్రచురిస్తూ పాఠక లోకానికి మార్గదర్శిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. క్యాలెండర్ ఆవిష్కరణ లో ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి తో పాటు అనపర్తి, బిక్కవోలు, పెదపూడి మండలాల మాజీ ఎంపీపీలు కర్రి శేషారత్నం, బేర వేణమ్మ, జుత్తుక సూర్య కుమారి, అనపర్తి ఎంపీడీవో మండ రామకృష్ణారెడ్డి, తహసిల్దార్ అనిల్ కుమార్, తెలుగుదేశం బిజెపి నేతలు చింత సురేష్ రెడ్డి, మల్లిడి సురేందర్ రెడ్డి, రిపోర్టర్ సుబ్రహ్మణ్యేశ్వర రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

## ఇంచార్జ్ కార్యదర్శులతో గ్రామ పంచాయతీలు నెట్టుకొస్తున్నాయి



**ఏలూరు జనవరి 8 (పెన్ పవర్):** వర్షాలు కురుస్తూ వ్యాధులు ప్రబలుతున్న పరిస్థితుల్లో జిల్లాలో అనేక పంచాయతీలు కార్యదర్శులు లేక ఇన్చార్జి కార్యదర్శులతో కాలం వెళ్లదీస్తున్నాయి. సమీప సచివాలయాల్లో గ్రేడ్-4 కార్యదర్శులకు పంచాయతీ బాధ్యతలను అప్పగించి కార్యదర్శులు లోటును భర్తీ చేసేందుకు ఉద్దేశించిన దస్త్రం మూలన పడింది. రాష్ట్రంలో ఉమ్మడి విశాఖ మినహా అన్ని జిల్లాల్లోనూ ఈ ప్రక్రియ పూర్తయినప్పటికీ ఇక్కడ మాత్రం అమలు కాలేదు. అధికారుల అలసత్వం, వైకాపా ప్రభుత్వ నిర్లక్ష్యం ఈ పరిస్థితికి కారణంగా మారింది. ఫలితంగా పంచాయతీల నిర్వహణపై పర్యవేక్షణ కొరవడి గ్రామాల్లో తాగునీరు, పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా జరగడం లేదు. కొల్లేరు ప్రాంతంలో మరింత ధైర్యంగా ఉంది.

జిల్లాలో పంచాయతీలను 200 వరకు క్లస్టర్ గా విభజించారు. ఒక్కో కార్యదర్శికి 2 లేదా 3 పంచాయతీల బాధ్యతలు అప్పగించారు. దీంతో వారికి పని భారం పెరగడంతో పాటు, ఏ సమయంలో ఈ పంచాయతీ పరిధిలో ఉంటున్నారో ప్రజలకు తెలియక అవస్థలు పడుతున్నారు. అక్కడికి వెళ్తే ఇక్కడ, ఇక్కడకు వెళ్తే అక్కడ ఉంటున్నారని పలువురు వాపోతున్నారు. -పెదపాడు మండలంలో 23 పంచాయతీలు ఉండగా వీటిలో 7 పంచాయతీలు ఇన్చార్జులతో కాలక్షేపం చేస్తున్నాయి. కలపర్రు, వసంతవాడ, కొత్తూరు, నాయుడు గూడెం, కొక్కెరపాడు, గుడిపాడు, వీరమ్మ కుంట పంచాయతీలకు రెగ్యులర్ కార్యదర్శులు లేరు. నాయుడు గూడెం పంచాయతీకి వట్లూరు కార్యదర్శిని, వసంత వాడ పంచాయతీకి పెదపాడు కార్యదర్శిని, కొత్తూరు పంచాయతీకి తోట గూడెం కార్యదర్శిని కొత్తూరుకు, ఏపూరు కార్యదర్శిని కలపర్రు పంచాయతీకి, కొక్కిరపాడుకు అప్పన్న వీడు పంచాయతీకి ఇన్చార్జులుగా బాధ్యతలు అప్పగించారు.

రెగ్యులర్ కార్యదర్శులు లేక ఇన్చార్జులతో నడుస్తున్న పంచాయితీ పంచాయితీల సమాచారం, వివరాలను మండల అధికారులు జిల్లా కేంద్రానికి పంపారు. సచివాలయాల్లోని గ్రేడ్ 5 కార్యదర్శులకు ఒక్కో పంచాయతీ బాధ్యతలు అప్పగించారు. దానిని జిల్లా పంచాయతీ అధికారి ద్వారా జిల్లా కలెక్టర్ కు నివేదిస్తున్నారు. యుద్ధ ప్రాతిపదికన ఇన్చార్జులు స్థానంలో గ్రేడ్ 5 కార్యదర్శులకు బాధ్యతలు అప్పగించే ప్రక్రియ పూర్తి చేస్తున్నారు.



## పెన్ పవర్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీఓ రమణ

**తాళ్ళపూడి, పెన్ పవర్, జనవరి 8:** పెన్ పవర్ తెలుగు దిన పత్రిక నూతన సంవత్సర 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీడీఓ టి.బి.వి.రమణ. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రికలు అంటే ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండి, ప్రజా సమస్యలపై పోరాడుతూ నైతిక విలువలు కలిగిన ఉంటాయని అన్నారు. అటువంటి పత్రికలను గౌరవించే బాధ్యత అందరిపై ఉంటుందని తెలిపారు.

## గ్రామాలలో పెద్దగా కనిపించని సంక్రాంతి శోభ





**పెన్ పవర్,గోపాలపురం, జనవరి 8:** హిందువులు సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే అతి పెద్ద పండుగ సంక్రాంతి. ప్రతి ఏటా జనవరి 15వ తేదీన ఈ పండుగ వస్తుంది .అయితే సంక్రాంతికి నెల రోజుల ముందు సూర్యుడు మకర రాశిలోకి ప్రవేశించినప్పటి నుండి పండుగ వాతావరణం మొదలవుతుంది.ముఖ్యంగా పల్లెల్లో ఇంటి ముంగిట కల్లాపులు,రంగురంగుల రంగవల్లులు,గొబ్బెమ్మలు, వాటి చుట్టూ తిరిగి అమ్మాయిల ఆటపాటలు వంటివి పండుగ వాతావరణాన్ని పోలి ఉంటాయి.అలాగే గ్రామాలలో హరిదాసుడు హరినామ సంకీర్తనలను వినిపిస్తూ భిక్షాటన చేయడం,జంగమ దేవరులు శివనామాన్ని స్మరిస్తూ చేతిలో ఉన్న శంఖాన్ని ఊది గంట వాయిస్తూ ప్రతి వారిని ఆశీర్వదిస్తూ ఉంటారు.అలాగే గంగిరెడ్లవారులు కాశి కావుల్లో పిట్టలదొర సంచార జాతులు అయిన సంచులు తదితరులు తమ కళారూపాలను ప్రదర్శిస్తూ భిక్షాటన చేయడం ఆనవాయితీ.వీరు ఏడాదిలో మిగిలిన రోజుల్లో కాయ కష్టం, కులవృత్తులు చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉంటారు.సంక్రాంతి సమయంలో మాత్రం ఆ నెల రోజులు ఆధ్యాత్మిక సంకీర్తనలు పాడుకుంటూ తమ కుల దైవాన్ని స్మరిస్తూ గ్రామాలలో భిక్షాటన గావిస్తూ ఉంటారు.అయితే ఇటీవల అటువంటి వారి సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది.హరిదాసుళ్ళు తెలంగాణలోని భద్రాచలం చుట్టుపక్కల ప్రాంతం నుండి వస్తారు.అలాగే జంగమ దేవరులు నెల్లూరు పరిసర ప్రాంతాల నుండి వచ్చి స్థానికంగా తాత్కాలికంగా వసతిని ఈ నెల రోజులు ఈ ప్రాంతాలలోనే ఉండి భిక్షాటన చేస్తూ ఉంటారు.పండుగ అనంతరం తమ తమ గ్రామాలకు తిరిగి ప్రయాణమవుతారు.అయితే కాలంలో మార్పులు ఆరోగ్యం సహకరించకపోవడం వంటి కారణాలతో చాలామంది సంక్రాంతి సమయంలో కనిపించడం అరుదుగా మారింది.పూర్వకాలంలో హరిదాసుడు నడుచుకుంటూ సంకీర్తనలు పాడుతూ ఇంటింటికి వెళ్లి భిక్షాటన చేసేవారు.గ్రామాలు పెద్దవి కావడం వయసు సహకరించకపోవడం వంటి కారణాలతో ద్విచక్ర వాహనంపై వారు భిక్షాటన చేస్తున్నారు.ఇక గంగిరెద్దుల వారి విషయాలకు వస్తే దాదాపుగా కనుమరుగైపోతున్నారనే చెప్పవచ్చు.అక్కడక్కడ తుతు మంత్రముగా గంగిరెద్దులను ఊరేగిస్తున్నారు తప్ప గతంలో మాదిరిగా గంగిరెద్దులు కనిపించడం లేదు.కేవలం సంక్రాంతి సమయంలో మాత్రమే కనిపించే పిట్టలదొర విషయానికి వస్తే అది అంతంత మాత్రమే.అలాగే పగటి వేషగాళ్లు రోజుకొక కథ చెప్పున 64 కలలు ప్రదర్శిస్తూ ఉండేవారు.ప్రస్తుతం అవేమీ కానరావడం లేదు.ప్రజల్లో భక్తి భావం సన్నగిల్లడం ఏళ్ల తరబడి ఈ వృత్తులపై ఆధారపడేవారు వేరే వృత్తుల్లో స్థిరపడిపోయి ఉండడం వంటి కారణాలతో ఈ పండగ నాటి కళాకారుల రాక రాను రాను తగ్గిపోతుంది అని చెప్పవచ్చు.వీరిలో ప్రస్తుత ఉన్న వ్యక్తులు వృద్ధులు అయిపోతే వచ్చే తరంలో ప్రస్తుతం కనిపించే వారిని సైతం చూడమేమో అని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ నేపథ్యంలో హిందువులు అత్యంత పవిత్రంగా జరుపుకునే ఈ సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వచ్చే కళాకారులను ఆదుకుంటే వారు పది కాలాలు తమ కళా రూపాన్ని ప్రదర్శిస్తూ ప్రజలకు వినోదాన్ని ఆధ్యాత్మిక చింతనను కలిగిస్తారని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ఎన్ పి ఎస్ ఎస్ యాప్ పై రైతులకు అవగాహన.






**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి 8:** రైతులకు ఎన్ పి ఎస్ ఎస్ యాప్ పై రెండు రోజులపాటు అవగాహన సదస్సులు నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారిణి బి జ్యోతి బుధవారం తెలిపారు. పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ, దాని అనుబంధ సంస్థల ఆధ్వర్యంలో మండల పరిధిలోని పెద్దనాపల్లి, యర్రవరం గ్రామాల్లో రైతులకు జాతీయ మిత్ర పురుగు సంరక్షణ యాప్ (ఎన్ పి ఎస్ ఎస్ యాప్) పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రైతులనుఉద్దేశించి ఎం ఏ ఓ జ్యోతి మాట్లాడుతూ ఎన్ పి ఎస్ ఎస్ యాప్ నందు ప్రతీ ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేసుకుని తమ పొలంలో ఉన్న పురుగు , తెగుళ్ల వివరాలను ఫోటో తీసి అప్లోడ్ చేయడం ద్వారా నివారణ మార్గాలు తెలుసుకోవచ్చు అన్నారు. పీఎండిఎస్ విత్తనాల సాగు ద్వారా భూసారాన్ని పెంచవచ్చని తద్వారా పంటకు అన్ని రకాల పోషకాలు అందుతాయని తెలిపారు.జీవన ఎరువులు అజోస్పైరిల్లం, రైజోబియం, పాస్ఫో బాక్టీరియా ల వినియోగం ద్వారా చాలా వరకు ఎరువుల వాడకం తగ్గడంతో పాటు నాణ్యమైన పంటను పండించి మన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుద్ధ సూర్యప్రకాష్ , సుంకర సత్యనారాయణ, గ్రామ నాయకులు బస్సా మహాలక్ష్మి ప్రసాద్, మైరాల కనకరావు , ఉగ్గిన సతీష్, గ్రామ వ్యవసాయ, ఉద్యానవన సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా చిర్రి బాలరాజు పుట్టినరోజు వేడుకలు





**జీలుగుమిల్లి ,పెన్ పవర్, జనవరి 8 :**పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ ఎమ్మెల్యే చిర్రి బాలరాజు జన్మదిన వేడుకలు బుధవారం బర్రింకలపాడు గ్రామంలో ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో క్రీడా సంబరాలు నిర్వహించారు. క్రికెట్, వాలీబాల్ ,షటిల్, విలువిద్య ,ముగ్గుల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి ప్రైజ్ మనీ, బహుమతులు అందజేశారు. నియోజకవర్గం లోని నాయకులు, అధికారులు వేలాదిమంది అభిమానులు శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్ యాదవ్, ఏపీ ట్రైకర్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు, పోలవరం నియోజకవర్గం జనసేన పార్టీ అధికార ప్రతినిధి గడ్డమణుగు రవికుమార్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, బొమ్మిడి దయాకర్, మద్దిపాటి వెంకట్ రాజు, బొలిశెట్టి వెంకటేశ్వరరావు, పచ్చమట్ల ధర్మరాజు, డిసిసిబి మాజీ చైర్మన్ కరాటం రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి, జీలుగుమిల్లి మండల జనసేన పార్టీ అధ్యక్షులు పసుపులేటి రాము, ఏడు మండలాల పాత్రికేయులు, కూటమి నాయకులు ఉన్నారు.

## పదవతరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ




**గోకవరం , పెన్ పవర్, జనవరి 08 :** స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవతరగతి చదువుకున్న 1986-87 బ్యాచ్ విద్యార్థులచే స్థాపించబడిన చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ ద్వారా బుధవారం ఉన్నత పాఠశాలలో పదవతరగతి విద్యార్థినీ విద్యార్థులకు యూటిఎఫ్ వారిచే రూపొందించిన 132 స్టడీమెటీరియల్ పుస్తకాలను ను ఉచితంగా అందజేశారు.చైల్డ్ హుడ్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ చైర్మన్ గంగిశెట్టి బాలకోటేశ్వరరావు, ప్రెసిడెంట్ గండి భవాని, సెక్రటరీ కేతమోలు శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ కోండ్రపు శ్రీనివాసరావు చేతులమీదుగా పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు.విద్యార్థులు స్టడీమెటీరియల్ ను సద్వినియోగం చేసుకుని మంచిమార్కులు సంపాదించుకోవాలని స్కూల్ చైర్మన్ రత్నాజీ , హైస్కూల్ హెచ్ ఎం పిఎస్ఎన్ రెడ్డి,సిఎఫ్ఎఫ్ సభ్యులు, ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.పదవతరగతి పరీక్షల్లో మండలంలో మొదటిస్థానంలో నిలిచిన స్థానిక హైస్కూల్ విద్యార్థులకు బహుమతులు అందజేస్తామని చిల్డ్రన్ ఫ్రెండ్స్ ఫౌండేషన్ సభ్యులు తెలిపారు.కార్యక్రమంలో సిఎఫ్ ఎఫ్ సభ్యులు కర్రి భాస్కరరెడ్డి,యార్ధల శ్రీనివాసరావు, వైవియస్ గణేష్ ఉపాధ్యాయులు నూకరాజు, రాంబాబు ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# హైందవ శంఖారావానికి ఎమ్మెల్యే నెహ్రూ సహకారం మరువలేనిది

- భారతీయ ధర్మ పరిషత్ జిల్లా అధ్యక్షులు నాగేంద్ర చౌదరి



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** ఇటీవల విజయవాడలో జరిగిన హైందవ శంఖారావం కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ నుంచి వెళ్లిన హిందూ సైనికులకు జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అందించిన సహకారం మరువలేనిదని భారతీయ ధర్మపరిషత్తు జిల్లా అధ్యక్షులు పాలచర్ల నాగేంద్ర చౌదరి అన్నారు. బుధవారం జగ్గంపేట మండలం ఇర్రిపాక శివ కేశవులు ఆలయం వద్ద జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకు నాగేంద్ర చౌదరి బృందం కృతజ్ఞతలు తెలియజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నాగేంద్ర చౌదరి మాట్లాడుతూ విజయవాడలో ఈనెల 5వ తేదీన జరిగిన శంఖారావం కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో జగ్గంపేట నియోజకవర్గం నుండి 30 బస్సుల్లో బయలుదేరిన హిందూ సైనికులతో తుని, ప్రత్తిపాడు పరిసర ప్రాంతాలు నుండి వెళ్లిన హిందూ బంధువులందరికీ మురారిలో ఉదయం అల్పాహారం ఏర్పాటు చేయడమే కాకుండా తిరిగి వచ్చే దారిలో పులిహోర, వాటర్ ప్యాకెట్స్ ఇచ్చి వారి క్షేమంగా ఇంటికి తిరిగి వచ్చే కార్యక్రమం జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో నేను మా బృందం ఈ కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేశామన్నారు. కార్యక్రమంలో భారతీయ ధర్మ పరిషత్, విశ్వహిందూ పరిషత్ సభ్యులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు టి షర్టును ఆవిష్కరించిన : మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు





**ఆత్రేయపురం పెన్ పవర్ జనవరి 8 :** సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోపి పడవ,ఈత ల పోటీలకు సర్వం సిద్ధం చేశామని మండల తహసిల్దార్ టి. రాజేశ్వరావు అన్నారు. బుధవారం మండల కేంద్రమైన ఆత్రేయపురంలో పోటీలో పాల్గొనే క్రీడాకారులకు మండల టిడిపి అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) టీ షర్టును ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగ తెలుగు వారి ఇష్టమైన పండుగని సంక్రాంతి పండుగకు వచ్చే పర్యాటకు కనువిందు చేసేలా కోనసీమ అందాలతో పాటు సంస్కృతి సంప్రదాయాలు కళ్ళకు కట్టినట్లుగా ఎంత చక్కగా అలంకరించారన్నారు. తహసిల్దార్ టి. రాజేశ్వరరావు మాట్లాడుతూ ఈ క్రీడలలో రాష్ట్రంలో ఉన్న జిల్లాల నుండి క్రీడాకారులు పాల్గొంటారని తెలిపారు. అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, గుంటూరు, కృష్ణ జిల్లా నుండి 2టీమ్ లు, కోనసీమ జిల్లా నుండి నాలుగు టీములు, ఏలూరు 2 టీమ్ లు కర్నూలు, నాగాయలంక 2టీమ్ వస్తాయని మొత్తం 15 టీం పాల్గొంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సిబ్బంది,దండు శివ, యువత పాల్గొన్నారు.

## పండుగలో జూదాలకు పాల్పడితే చర్యలు తప్పవు



**జగ్గంపేట(కిర్లంపూడి), పెన్ పవర్, జనవరి 8:** సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామాల్లో ఎక్కడైనా జూదాలు, కోడి పందేలు, గుండాట, పేకాట వంటి వాటికి పాల్పడితే చర్యలు తప్పవని జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ హెచ్చరించారు. దీనిలో భాగంగా బుధవారం కిర్లంపూడి మండలంలోని గోనేడ, తామరాడ, కృష్ణవరం, వేలంక, గెద్దనాపల్లి, కిర్లంపూడి, భూపాలపట్నం, ఎస్.తిమ్మాపురం గ్రామాల్లో జగ్గంపేట సీఐ శ్రీనివాస్, కిర్లంపూడి తహసీల్దార్ చిరంజీవి, వీఆర్వోలు ఇస్మాయిల్, ఆదినారాయణ, వెటర్నరీ అసిస్టెంట్ కృష్ణ, సునీల్, కిర్లంపూడి పోలీస్ సిబ్బంది ప్రసాద్, సుబ్బిరెడ్డి విస్తృతంగా పర్యటించారు. ఆయా గ్రామాల్లో కోడిపందేలు, జూదాలు జరిగే అనుమానిత ప్రదేశాలను పరిశీలించారు. జూదాలకు పాల్పడవద్దని ప్రజలకు అవగాహన కల్పించారు.

## మానవతా సేవలు అమోఘం. ఎంపీపీ సత్యనారాయణ




**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 8.**రాష్ట్రవ్యాప్తంగా మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చేస్తున్న సేవలు అమోఘమని గోపాలపురం ఎంపీపీ ఉండవల్లి సత్యనారాయణ కొనియాడారు. మండలంలోని వేళ్ళ చింతల గూడెం గ్రామానికి చెందిన కౌలూరి శ్రీజ ఐఐటి అగర్తలా లో మూడవ సంవత్సరం చదువుతున్నది. ఆమె ఉన్నత మైన చదువు నిమిత్తం వాదాలకుంట గ్రామానికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయులు, మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అయిన మల్లి పూడి హిత వర్షిని సతీష్ దంపతుల సహకారంతో స్వర్గీయ మల్లిపూడి సామ్యూల్ మాస్టర్ జ్ఞాపకార్థం 50 వేల రూపాయల విలువ చేసి ల్యాప్టాప్ ను బుధవారం బహుకరించారు. అలాగే మానవత సంస్థ మండల ఉపాధ్యక్షులు రాపాక పని కిషోర్ 5 వేల రూపాయల నగదు శ్రీ జకి అందజేశారు. ఈ సందర్భంగా మానవతా చైర్మన్ జొన్నలగడ్డ రాంబాబు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి ఉండవల్లి సుభాష్ చంద్రబోస్ లు మాట్లాడుతూ సంస్థ సభ్యులు మానవత్వంతో మెలగుతూ చాటి వారికి సహాయం చేస్తున్నారన్నారు. సంస్థ ఏర్పాటుచేసిన అనతి కాలంలోనే ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టడం ఆనందదాయకమని కొనియాడారు. ముందు ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి ఎంతోమందికి ప్రాణాన్ని జీవితాన్ని ఇవ్వాలని అన్నారు. రాంబాబు మాట్లాడుతూ సంస్థ అధిక మొత్తంలో విద్యా వైద్యానికి ఎక్కువ ఖర్చు చేస్తుందన్నారు కష్టాల్లో ఉన్న వారి ఒక్క కన్నీటి బొట్టు నైనా తుడవడమే తమ సంస్థ సభ్యుల ధ్యేయం అన్నారు. ఈ సందర్భంగా దాతలను దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి జోగేంద్ర ప్రసాద్ మానవతా సభ్యులు గుబ్బా లక్ష్మణరావు, ముప్పన కృప వరప్రసాద్ రెడ్డి, కాకర్ల శ్రీరామ్, జుజ్జువరపు ప్రసాద్, కాట్రు బ్రహ్మానందం, కొయ్య నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గంగుమళ్ల కాసుబాబు పుట్టినరోజు వేడుకలు



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,8:**అమలాపురం శ్రీదేవి బార్%ఌ% రెస్టారెంట్ అధినేత గంగుమళ్ల కాసు బాబు పుట్టినరోజు వేడుకలు బుధవారం సాయంత్రం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనను అమలాపురం ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షులు కొండేపూడి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామీణ సాంప్రదాయ క్రీడోత్సవాల్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు ప్రతిభ



**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఈనెల రెండవ తేదీ నుండి జరుగుతున్న గ్రామీణ సంప్రదాయ క్రీడల్లో జగ్గంపేట భాష్యం విద్యార్థులు ప్రతిభ కనబరిచారని పాఠశాల ప్రిన్సిపాల్ రెడ్డి సత్యనారాయణ తెలియజేశారు. జగ్గంపేట సర్కిల్ పరిధిలో పోలీస్ శాఖ వారిచే నిర్వహించిన ఈ క్రీడల్లో జగ్గంపేట భాష్యం స్కూల్ విద్యార్థినిలు త్రోబాల్ విభాగంలో మొదటి స్థానంలో నిలిచారన్నారు. కాకినాడ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జగ్గంపేట సీఐ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జగ్గంపేట ఎస్సై రఘునందన్ రావు, కిర్లంపూడి ఎస్సై సతీష్, గండేపల్లి ఎస్సై శివ బాబు నేతృత్వంలో సాంప్రదాయ గ్రామీణ క్రీడలు నిర్వహించారన్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థినిలకు జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ సతీమణి, కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యక్షురాలు జ్యోతుల మణి , పెద్దాపురం డి.ఎస్.పి శ్రీహరి రాజు, జగ్గంపేట జనసేన ఇన్చార్జ్ తుమ్మలపల్లి రమేష్ చేతుల మీదగా బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ కుసిరెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ మూడు మండలాల్లో 14 జట్లు పాల్గొనగా భాష్యం పాఠశాల విద్యార్థినిలు మొదటి స్థానం కైవసం చేసుకున్నారన్నారు. ఈ సందర్భంగా క్రీడల్లో గెలుపొందిన బాలికలకు భాష్యం విద్యాసంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ, జోనల్ ఇన్చార్జి గోవిందరాజులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ప్రిన్సిపాల్ వాణి, వ్యాయామ ఉపాధ్యాయులు రవినాగ్ పాల్గొన్నారు.

## జనసేన జగ్గంపేట ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పరామర్శ





**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** కిర్లంపూడి గ్రామంలో 3వ వార్డు మెంబర్ ఎల్లపు నాగలక్ష్మి మామయ్య ఎల్లపు సింహాచలం ఇటీవలే మరణించారు. ఈ విషయం తెలిసిన జనసేన పార్టీ జగ్గంపేట నియోజకవర్గ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ బుధవారం ఎల్లపు అప్పారావు, ఎల్లపు నాగలక్ష్మి మరియు వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎల్లపు దొరబాబు, గంధం ప్రభాకర్, నాగ బోయిన శివ, చిక్కాల కల్కి భగవాన్, బొండా రమణ, బొడ్డటి రాజు, దొడ్డ శ్రీను ఉన్నారు. అలాగే కాకినాడలో ముత్యాల పసుపులేటి సతీష్ తల్లి దశదినకర్మ కార్యక్రమంలో తుమ్మలపల్లి రమేష్ పాల్గొని సతీష్, వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# ప్రత్తిపాడు లో సంప్రదాయ క్రీడలను ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యప్రభ.





● క్రీడాకారులు గెలుపు, ఓటమి లను సమానంగా స్వీకరించాలి.

**ఏలేశ్వరం, పెన్ పవర్, జనవరి8:** మానవ జీవితం ఒక క్రీడ. మన నిజ జీవితంలో గెలుపు ఓటములను సమానంగానే స్వీకరించాలని ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్యప్రభ అన్నారు.జిల్లా పోలీస్ శాఖ ఆదేశాల మేరకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో ప్రత్తిపాడు సిఐ బి. సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఎస్ఐ ఎస్ లక్ష్మీకాంతం నేతృత్వంలో బుధవారం నిర్వహించిన గ్రామీణ సాంప్రదాయ క్రీడ పోటీలకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ,పెద్దాపురం డిఎస్పి శ్రీహరి రాజు లు ముఖ్య అతిథులుగా విచ్చేసి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పి శ్రీహరి రాజు మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా గ్రామీణ క్రీడా పోటీలను ఏర్పాటుచేసిన సిఐ బి ఎస్ అప్పారావు, ఎస్సై లక్ష్మీకాంతంలని అభినందించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ సాంప్రదాయ క్రీడలు కనుమరుగవుతున్న తరుణంలో పోలీసు వారి ఏర్పాటుచేసిన సాంప్రదాయక క్రీడలు జరిపించినందుకు సీఐ,ఎస్ఐలను ఎమ్మెల్యే అభినందించారు.మరుగున పడుతున్న గ్రామీణ క్రీడలను , సంక్రాంతి పండుగ పేరిట సంప్రదాయాలనుగుర్తు చేస్తూ , ప్రోత్సహిస్తున్న పోలీస్ శాఖ వారికి అభినందనలు అన్నారు.. పోలీసు వారు నిర్వహిస్తున్న ఈ క్రీడల ద్వారా గ్రామాల్లో ప్రజలకు, యువతకు, పోలీస్ శాఖ వారికి మధ్య సత్సంబంధాలు ఏర్పడతాయని అన్నారు.క్రీడల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరు గెలుపోవటమును సమానంగా స్వీకరించాలని కోరారు.క్రీడా పోటీలకు ఓటమి ఉండదని ఒకసారి విజయం సాధించడం మరోసారి అపజయం పొందడం పరిపాటి అని అది నిజ జీవితంలో కూడా వర్తిస్తుందని ఓటమి చెందినా మరోసారి మళ్లీ విజయంతో ముందుకు సాగుతామని అన్నారు.ప్రతి ఒక్కరు గ్రామీణ సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలని సంక్రాంతి సందర్భంలో జూదాలు,కోడి పందాలు ప్రోత్సహించకుండా ఇంతటి చక్కటి వాతావరణంలో నిర్వహిస్తున్న ఈ క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని అన్నారు.ప్రత్తిపాడు ఎస్సై ఎస్ లక్ష్మీకాంతం మాట్లాడుతూ సంక్రాంతి సందర్భంగా యువత అందరూ గ్రామీణ సాంప్రదాయ క్రీడల్లో పాల్గొనాలని పేకాట, గుండాట,కోడిపందాలు వంటి జూదానికి దూరంగా ఉండాలని, ఈ కబడ్డీ పోటీలకు 7 టీమ్స్ ప్రత్తిపాడు మండలంలో ప్రత్తిపాడు 2 టీంలు,రాచపల్లి, ధర్మవరం,ఏలూరు,గజ్జనపూడి, టి.రాయవరం నుండి పాల్గొనడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్నా శివ,బస్వా మహాలక్ష్మి ప్రసాద్,మాజీ ఎంపీటీసీ మైరాల కనకారావు, మండల నాయకులు,సర్పంచులు, ఎంపీటీసీలు,పోలీస్ సిబ్బంది, ఎన్డీఏ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడిఎస్ రైస్ కలిగిన వ్యక్తులపై కేసు నమోదు -ఎస్సై సతీష్



**గోపాలపురం, పెన్ పవర్, జనవరి 8.**
మండలంలోని మతంగమ్మ మెట్ట వద్ద ఉన్న శ్రీ మాతంగి మాత ఆగ్రో ప్రైవేట్ లిమిటెడ్ రైస్ మిల్ వద్ద ఉన్న పిడిఏస్ బియ్యాన్ని రెవెన్యూ అధికారులు పట్టుకున్నట్లు ఎస్సై కే సతీష్ కుమార్ బుధవారం విలేకరులుకు తెలిపారు. ఆయన కథనం ప్రకారం రెవెన్యూ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు తహసిల్దార్ కే అజయ్ బాబు, సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ టీ దివాకర్ల రైస్ మిల్లు లో తనిఖీలు నిర్వహించారన్నారు. రైస్ మిల్లు లోపల 44 బస్తాల పిడిఎస్ రైస్ మిల్లు ఆవరణలో 580 బస్తాలు పిడిఎస్ రైస్ లోడుతో ఉన్న లారీ ఉందన్నారు. ఇవి మొత్తం గా 31, 453 కేజీలు అని వాటి విలువ 14, 31,111 రూపాయలు ఉంటుందన్నారు. ఆ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని చిట్యాల గ్రామంలో ఉన్న మరో మిల్లుకు తరలించడం జరిగిందన్నారు. పిడిఏస్ రైస్ కలిగి ఉన్నారన్న నేరంపై మిల్లు యజమానులు, లారీ యజమాని, డ్రైవర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## అంధులకు సిద్ధార్థ విద్యార్థులు చేయూత.



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 08:**మండల కేంద్రంలోని శ్రీ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు, రావులపాలెంలోని శ్రీ సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు కలసి విజయవాడ స్నేహ అంధుల పాఠశాలకు మానవతా సహాయంగా విరాళాలను అధిక మొత్తంలో సేకరించి స్కూల్ అధినేత కె.ముల్లారావు చేతుల మీద 6,70,197 రూపాయలు బుధవారం అందజేసి అందరి మన్ననలు పొందారు. ఈ సందర్భంగా డైరెక్టర్ ముల్లారావు మాట్లాడుతూ ఇందులో ఆలమూరు సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు 2,43,531 రూపాయలు,రావులపాలెం సిద్ధార్థ స్కూల్ విద్యార్థులు 4,26,666 రూపాయలు విరాళాలు సేకరించి నిలిచిన విద్యార్థుల ఔన్నత్యం ఎంతో ఆనందించదగ్గ విషయమని ఆయన కొనియాడారు. విజయవాడలో స్నేహ అంధుల పాఠశాల శాశ్వత భవన నిర్మాణాలకు ఈ విరాళాలను అందివ్వడం ఎంతో గర్వకారణంగా ఆయన పేర్కొన్నారు. ఈ కృషికి కారణమైన విద్యార్థుల తల్లిదండ్రులను సిద్ధార్థ పాఠశాలల ప్రిన్సిపాల్స్ ను ఆయన అభినందించారు. విద్యార్థులు చిన్నతనం నుంచి ఇలాంటి సేవాగుణం అలవర్చుకుని అందరికీ ఆదర్శంగా నిలవాలన్నారు. ముందు ముందు కూడా ఇలాంటి ఎన్నో సేవా కార్యక్రమాలు తమ వంతుగా చేసి ఆపదలో ఉన్న వారికి చేయూతనందిస్తామని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ఏవో ప్రభాకర రెడ్డి, ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 18మందిపై కేసు నమోదు

**జగ్గంపేట, పెన్ పవర్, జనవరి 8:** జగ్గంపేట పోలీస్ సర్కిల్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 18మందిపై కేసు నమోదుచేసినట్లు జగ్గంపేట సీఐ వైఆర్ కె శ్రీనివాస్ తెలిపారు. వీరిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టగా 13మందికి ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున జరిమానా, మిగిలిన ఐదుగురికి రెండు రోజుల పాటు జైలు శిక్ష విధించారన్నారు. తాగి వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణాలు సంఖ్య తగ్గించేందుకు ప్రయాణీకులు హెల్మెట్ ధరించాలని సూచించారు.

## జిల్లా అండర్-12 క్రికెట్ టీమ్ కి అమలాపురం విద్యార్థి ఎంపిక



**అమలాపురం రూరల్, పెన్ పవర్, జనవరి,8** ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అండర్ -12 క్రికెట్ పోటీలకు అమలాపురం సహస్ర ఇంటర్నేషనల్ స్కూల్ కి చెందిన ఆరవ తరగతి విద్యార్థి సబ్బెళ్ళ విశ్వ ఫణీందర్ రెడ్డి గేమ్ ఆన్ క్రికెట్ అకాడమీ లో కోచింగ్ తీసుకుని ఎంపికయినట్టు పాఠశాల డైరెక్టర్ శ్రీ రవణ%శీ% వేణుగోపాల్ రావు గారు, ప్రిన్సిపాల్ శ్రీమతి గౌసియా బేగం తెలిపారు.ఈ నెల 2 నుంచి 6వ తేదీ వరకు కాకినాడలో జరిగిన క్రికెట్ పోటీల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా తరుపున ఫణీందర్ ఆడి మంచి ప్రతిభ కనబరిచారన్నారు.

## కోడి పందాలు పేకాట ప్రోత్సహిస్తే కఠిన చర్యలు సి.ఐ..



**అడ్డతీగల ,పెన్ పవర్, జనవరి08:** సంక్రాంతి సమీపించడంతో ఎవరైనా కోడిపందాలు, పేకాట, గుండాట వంటి జూదాలకు పాల్పడితే, కఠిన చర్యలు తప్పవని అడ్డతీగల సీ.ఐ బి. నరసింహమూర్తి తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా సంప్రదాయ క్రీడలకు మక్కువ చూపాలని సిఐ తెలిపారు. చట్టాన్ని అతిక్రమించి ఎవరైనా ప్రవర్తిస్తే చర్యలు తప్పవని సీ.ఐ హెచ్చరించారు.

## అమిత్ షా వ్యాఖ్యలు సరికావు- రామ్మోహన్ రావు

**గోపాలపురం,పెన్ పవర్, జనవరి 8:** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడడం సరైన పద్ధతి కాదని గోపాలపురం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మట్టపర్తి రామ్మోహన్రావు అన్నారు. అమిత్ షా వ్యంగ్యం గా మాట్లాడిన తీరు నిరసిస్తూ గోపాలపురంలో నాలుగు రోడ్ల కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం దగ్గర గురువారం నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఉదయం 11 గంటలకు జరిగే ఈ నిరసన కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టి కే విశ్వేశ్వరరెడ్డి , రాష్ట్ర పార్టీ కార్యవర్గ సభ్యులు జేష్ట సతీష్ బాబు, నియోజకవర్గ కోఆర్డినేటర్ మార్టిన్ లూథర్ తదితరులు హాజరు అవుతారని అన్నారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని రామ్మోహన్ రావు పిలుపునిచ్చారు.

## టాలెంట్ టెస్టులో నేతాజీ విద్యార్థుల ప్రతిభ



**ఆలమూరు, పెన్ పవర్, జనవరి 08:**ఇటీవల కడియంలో ఎన్నారై కాలేజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ టెస్టులో బైపిసి పదవ తరగతి నందు మండలంలోని చెముడులంక నేతాజీ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచారని కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాసరావు బుధవారం తెలిపారు. విజేతలుగా ప్రధమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన విద్యార్థులైన బడుగువానిలంకకు చెందిన సింగవరపు దుర్గా లక్ష్మీ, మడికికి చెందిన దూలం భావనలు వరుసగా నిలవగా ఎంపీసీ నందు బడుగువానిలంకకు చెందిన నేతల అఖిల్ ద్వితీయ స్థానంలో నిలిచాడు. దీంతో ఆయన ఆధ్వర్యంలో స్కూల్లో విజేతలను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ టాలెంట్ టెస్ట్ రెండు మండలాల పరిధిలో 300 మంది 10వ తరగతి విద్యార్థులు పాల్గన్నారని తెలిపారు.ఆలమూరు,కడియం మండలాలకు చెందిన వివిధ స్కూళ్ల నుంచి విద్యార్థులను ప్రతిభ ఆధారంగా ఎంపిక చేయగా ఈ టాలెంట్ టెస్టో వారంతా పాల్గన్నారని ఆయన తెలిపారు. ఇప్పటికే మా విద్యార్థులు నవోదయతో పాటుగా వివిధ టాలెంట్ టెస్టుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ సీట్లు సాధించడమే కాకుండా ప్రత్యేక ప్రశంస పత్రాలు, షీల్డ్ లు పొందారని ఆయన తెలిపారు. అలాగే విజేతలను మాజీ ఎంపిటిసి నాగిరెడ్డి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచ్ నాగిరెడ్డి వెంకటరత్నం, తదితరులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్నారై కాలేజ్ ప్రిన్సిపాల్ మురళీకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అంబారాన్ని తాకిన సంక్రాంతి సంబరాలు





**కాజులూరు,పెన్‌పవర్,జనవరి8:**మండల పరిధిలోని శ్రీకోటి హైస్కూల్ లో కరస్పాండెంట్ కాదా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సంక్రాంతి సంబరాలు అంబరాన్ని తాకాయి.సంక్రాంతి సంబరాల కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి వాసంశెట్టి సత్యం హాజరయ్యారు. అలాగే ఆయనతోపాటు మరి కొంతమంది నాయకులు,అధికారులు హాజరై ఘనంగా సంక్రాంతి ముందస్తు సంబరాలు నిర్వహించారు.కూటమి నాయకులు స్కూల్ విద్యార్థులు,ఉపాధ్యాయులతో కలిసి సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విద్యార్థినిలు ఆటపాటలతో సందడి చేశారు.దీనిలో భాగంగా రెండు టీంలుగా స్కూల్ ఉపాధ్యాయులు ముగ్గులు పోటీలు నిర్వహించారు.అలాగే విద్యార్థులు వివిధ వేషధారణతో పలువుర్ని ఆకర్షించారు.అలాగే కొంతమంది విద్యార్థులు గాలిపటాలు ఎగరవేసారు. విజేతలకు వాసంశెట్టి సత్యం,గొల్లపాలెం ఎస్ఐ ఎం.మోహన్ కుమార్,చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. అంతకు ముందు మాజీ ఎంపీపీ యాళ్ల కృష్ణారావు,దేగల సతీష్ తదితరులు భోగిమంటలు వెలిగించి సంక్రాంతి సంబరాలను ప్రారంభించారు. అనంతరం శ్రీ కోటీ ఇంగ్లీష్ మీడియం హైకూల్‌లో సంక్రాంతి సంబరాల ఏర్పాట్లను కూటమి నేతలు, అధికారులు తిలకించారు.క్కూల్ టీచర్స్ విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు.పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థినీ, విద్యార్థులకు పలువురు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో డేవిడ్, ఎస్సై ఎం.మోహన్ కుమార్, కాజులూరు పంచాయతీ కార్యదర్శి కర్రి ఈశ్వరి, కూటమి నాయకులు,పోలీస్ సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రైవేట్ క్కూల్ కరస్పాండెంట్లు తదితరులు పాల్గొన్నారు.



## జూనియర్ అసిస్టెంట్ శాస్త్రి కి ఘన సత్కారం.



**కె గంగవరం పెన్ పవర్ జనవరి 8:**కె గంగవరం మండలం దంగేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో జూనియర్ అసిస్టెంట్ గా సేవలందించి సాధారణ బదిలీ లలో టేకి ఉన్నత పాఠశాలకు వెళ్ళిన టి.వి.ఎస్.శాస్త్రిని పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేదునూరు రాజు అధ్యక్షతన ఘనంగా సత్కరించటం జరిగింది.ఈ సందర్భంగా జూనియర్ అసిస్టెంట్ గా ఆయన అందించిన సేవలను,ఆయన పనితీరును,వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు.దుశ్శాలువతో సత్కరించి,మెమెంటోఅందజేసిన అందజేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు దొంతంశెట్టి శ్రీనివాసరావు,చీపురుపల్లి నిర్మల,దొండపాటి సామ్యూల్ జోసెఫ్,బి.వి.ఆర్.ఎస్.లక్ష్మీ, సీనియర్ హిందీ పండిట్ మాచవరపు ప్రసాద్ తదితర ఉపాధ్యాయులు,పాఠశాల యాజమాన్య కమిటీ చైర్ పర్సన్,కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కోడి పందాలు,గుండాట్లు ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవు. ఎస్సై జానీ భాష.



**కె గంగవరం పెన్ పవర్ జనవరి 08:** సంక్రాంతి పండుగ సందర్భంగా మండలంలో ఎక్కడైనా కోడిపందాలు,గుండాటలు,పేకాట వంటి వాటిని ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని కే గంగవరం ఎస్సై జానీ భాష హెచ్చరించారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామాలలో జాతరలు ఉన్నవాళ్లు తప్పనిసరిగా పోలీసు వారి ముందస్తు అనుమతి తీసుకోవలెను.జాతరలో రికార్డింగ్ డాన్సులు,అశ్లీల నృత్యాలు,హిజ్రా డాన్సులు పేకాట,గుండాట, కోడిపందాలు వంటి జూద క్రీడలు అసాంఘిక కార్యక్రమాలు ఏర్పాటు చేసినయెడల సదరు జాతర కమిటీ సభ్యులు మరియు ఆర్గనైజర్స్ పోలీసు వారు తీసుకొను చట్టపరమైన చర్యలకు బాధ్యులుగుదురని తెలియజేయడమైనది. జాతర కార్యక్రమాలలో సౌండ్ బాక్సులను ఏర్పాటు చేసినయెడల తప్పనిసరిగా పోలీసు వారి ముందస్తు అనుమతి తీసుకోవలెను.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండలంలో జూద క్రీడలలో పాల్గొనేవారని 66మందిని గుర్తించి అందులో ఇప్పటివరకు 30 మందిపై బైండోవర్లు చేయడం జరిగినది. ఇటువంటి జూద క్రీడలలో పాల్గొని యువత వారి భవిష్యత్తును నాశనం చేసుకోరాదని హెచ్చరించడం జరిగినది.అలాగే మండలంలో కొన్ని గ్రామాలలో పెద్దల సహకారంతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం జరుగుచున్నది. ఇంకనూ కొన్ని గ్రామాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయవలసియున్నది. ఈ విధంగా మండలం మొత్తం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం వలన గ్రామాలలో జరిగే దొంగతనాలను అరికట్టగలమని తెలియజేయడమైనది.

# వీక్షిత్ భారత్ జాతీయస్థాయి పోటీలకు ఆదిత్య డిగ్రీ కళాశాల విద్యార్థి ఎంపిక



కాకినాడ. పెన్ పవర్ జనవరి 8 :స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల(స్వయం ప్రతిపత్తి) జాతీయ సేవా పథకం వాలంటీర్ వీక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్- 2025 జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు ఆదిత్య డిగ్రీ, పీజీ కళాశాలల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బి ఈ వి ఎల్ నాయుడు తెలిపారు.ఆదిత్య డిగ్రీ కళాశాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ఎస్ అను భార్గవి "వీక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్- 2025" రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికయింది.మొదటి రెండు దశలు ఆన్లైన్లో నిర్వహించగా మూడవ దశ రాష్ట్రస్థాయి పోటీలు ఇటీవల గుంటూరు నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగాయి. పది విభాగాలలో మూడు దశలలో జరిగిన ఈ పోటీలలో "భారతదేశాన్ని గ్లోబల్ మ్యానుఫ్యాక్చరింగ్ పవర్ హౌస్‌గా మార్చడం" అనే విభాగంలో పాల్గొన్న అను భార్గవి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది.న్యూఢిల్లీ భారత్ మండపంలో ఈనెల 10,11,12 తేదీలలో "విక్షిత్ భారత్ యంగ్ లీడర్ డైలాగ్- 2025" పోటీలు జరగనున్నాయి. చివరి రోజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సమక్షంలో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు.

ఈ సందర్భంగా డైరెక్టర్ డాక్టర్ నాయుడు మాట్లాడుతూ విద్యార్థులు భావిభారత రథసారథులని,అన్ని రంగాలలో రాణించాలని అన్నారు. సేవా కార్యక్రమాలతో పాటు విద్యా సాంస్కృతిక సాంకేతిక రంగాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ముందు ఉండడం అభినందనీయమని అన్నారు. అను భార్గవిని అభినందించి జాతీయ స్థాయిలో చక్కని ప్రతిభ కనబరిచి కళాశాలకు,తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు.విక్షిత్ భారత్ యంగ్ లీడర్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఎస్ అను భార్గవిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, డిగ్రీ కళాశాలల సెక్రెటరీ డాక్టర్ నల్లమిల్లి సుగుణా రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ సి.సత్యనారాయణ,క్యాంపస్ ఇంచార్జ్ మూర్తి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు టి తేజేశ్వరరావు,గౌరీ ప్రియ మరియు అధ్యాపకులు అభినందించారు.

# టి సుధారాణికి పీహెచ్డీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు



కాకినాడ. పెన్ పవర్ జనవరి 8 : నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి సుధారాణి సిద్ధాంత వ్యాసం మిషన్ లెర్నింగ్ బేస్డ్ మెథడ్స్ ఫర్ ప్రోటీన్ సీక్వెన్స్ క్లాసిఫికేషన్ అండ్ స్ట్రక్చర్ ప్రిడిక్షన్ జేఎన్టీయూకే అధికారులచే ఆమోదముద్ర పొందింది. ఈమెకు పిహెచ్డి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ సిఎస్సి విభాగంలో లభించింది. టి. సుధారాణి తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జేఎన్టీయూకే కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ పీజీ అండ్ సిఎస్ఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ డి.హరిత, ఏలూరులోని సర్ సి ఆర్ రెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ సిఎస్సి విభాగం ప్రొఫెసర్ డాక్టర్ ఏ ఏసు బాబు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

## 19న విజయవాడలో జరిగే గిరిజన సమ్మేళన సభను విజయవంతం చేయండి



కాకినాడ.పెన్ పవర్ జనవరి 8 :ఈనెల 19వ తేదీన గిరిజన ఆదివాసి సమ్మేళనసభ విజయవాడ వేదికగా నిర్వహిస్తున్నట్లు గిరిజన ప్రజా సమాఖ్య,గిరిజన ఐక్య వేదిక రాష్ట్ర కార్యనిర్వాహన కార్యదర్శి డా.మధు కుమార్ తెలిపారు. మంగళవారం ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్ ప్రిన్సిపాల్ డా.ఎం.కమల కుమారి ముఖ్యఅతిథిగా హాజరై గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ కమిటీ ఆధ్వర్యంలో గిరిజనులను జాగృతం చేసే కార్యక్రమాలు నిర్వహించడం సంతోషకరమని ఈనెల 19వ తేదీన విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించే గిరిజన ఆదివాసి సమ్మేళన సభ జయప్రదం చేయాలని ప్రిన్సిపాల్ పిలుపునిచ్చారు.గిరిజన ప్రజా సమాఖ్య,ఐక్యవేదిక రాష్ట్ర కార్య నిర్వహణ కార్యదర్శి డా.ఎల్.మధుకుమార్ మాట్లాడుతూ ఈ సభకు ముఖ్యఅతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు,జాతీయ ఎస్టి కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్,ఏపీ రాష్ట్ర ఎస్టీ కమిషన్ చైర్మన్ డాక్టర్ డివిజి శంకర్రావు, కేరళ ఐజి లక్ష్మణ్ నాయక్, మాజీ ఎంపీ సీతారాం నాయక్, ప్రముఖ నేతలు హాజరవుతున్నారన్నారు. అదేవిధంగా గిరిజన సంస్కృతి సంప్రదాయాలతో గిరిజన కళాబృందంచే సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. గిరిజన ప్రజల జీవన ప్రమాణం స్థాయిని పెంచే లక్ష్యంతో గిరిజనుల ఆత్మగౌరావానికై జరిగే గిరిజన ఆదివాసి సమ్మేళన సభకు వేలాదిగా గిరిజన ఆదివాసిలు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మహమూద్ నదీమ్, డా. జోసఫ్ స్టీఫెన్,డా.గోపి,మనోజ్ దేవా,డా.హరిబాబు విద్యార్థులు కళ్యాణ్, ప్రవీణ్,సాయి ప్రవీణ్,వసంత్,పద్మాకర్,నందిని, కుమారి తదితరులు జిపిఎస్ వివిధ జిల్లాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 25 లో కాకినాడ జిల్లా విజయకేతనం






కాకినాడ.పెన్ పవర్ జనవరి 8 :విజయవాడ మురళి రిసార్ట్స్ లో 7, 8 వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర విద్యా వైజ్ఞానిక ప్రదర్శన 2024 25 లో కాకినాడ జిల్లా విజయకేతనం ఎగురవేసింది. వ్యక్తిగత విభాగంలో రెండు స్థానాలు టీచర్ విభాగంలో ఒక స్థానంలో ప్రథమ స్థానంలో నిలిచి పుదుచ్చేరిలో 20 నుంచి 24 జనవరిలో నిర్వహించబోతున్న దక్షిణ భారతదేశ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనబోతున్నారు.

బెండపూడి జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి బలరామ శివ తయారుచేసిన సూర్యుని అనుసరించే సోలార్ పలకల ప్రాజెక్టు వ్యక్తిగత విభాగంలో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈ ప్రాజెక్టుకు కే సత్య శ్రీ భౌతిక శాస్త్ర ఉపాధ్యాయురాలు గైడ్ టీచర్ గా వ్యవహరించారు. ధర్మవరంజిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి సాయిబాబు తయారుచేసిన మల్టీపర్పస్ మిషన్ ప్రాజెక్టు వ్యక్తిగత విభాగంలో నిలిచి బహుమతి సాధించింది. దీనికి ఆకుల శివకుమార్ గైడ్ టీజర్ గా వ్యవహరించారు.టీచర్ ఎగ్జిబిట్ విభాగంలో గణిత అవధాని రవిశంకర్ తయారుచేసిన ఆల్రౌండర్ 90 డిగ్రీస్ ప్రాజెక్టు దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనకు ఎంపికైంది. మొత్తం రెండు విభాగాల్లో మూడు స్థానాలు కైవసం చేసుకుని కాకినాడ జిల్లా జై కేతనం ఎగరవేసిందని జిల్లా సైన్స్ అధికారి ఎం శ్రీనివాస్ వినిల్ తెలియజేశారు జిల్లా విద్యాశాఖ అధికారి పిల్లి రమేష్ కాకినాడ జిల్లా ఏపీసి సమగ్ర శిక్ష వేణుగోపాల్ విద్యార్థులను ఉపాధ్యాయులను ప్రశంసించారు. ఈనెల 20వ తారీకు నుండి 24 వ తారీకు వరకు పుదుచ్చేరిలో జరిగే దక్షిణ భారత విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో కూడా అత్యుత్తమ ప్రతిభను కనబరిచాలని జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాస్ వినిల్ ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి వారి ఆధ్వర్యంలో నిష్ణాతులైన రిసోర్స్ పర్సనల్ చే శిక్షణ ఇప్పించుటకు ఏర్పాట్లు చేశామని ప్రాజెక్టులను మరింత మెరుగుపరుచుకుని దక్షిణ భారతదేశ విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొని అక్కడ కూడా జయకేతనం ఎగరవేయాలని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# కాకినాడలో వైశ్యరాజు జ్యూయలర్స్ షోరూము ప్రారంభం



కాకినాడ.పెన్ పవర్ జనవరి 8 :కాకినాడ పులవర్తి వారి వీధి నందు వైశ్యరాజు జ్యూయలర్స్ వారి నూతన షోరూము ప్రారంభానికి ముఖ్య అతిధిగా కాకినాడ పార్లమెంట్ లోక్ సభ సభ్యులు తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్,ప్రత్యేక అతిధిగా కాకినాడ అర్బన్ డెవలప్మెంట్ ఆథారిటీ చైర్మన్ తుమ్మల రామస్వామి (బాబు) విచ్చేసి, షోరూమును ప్రారంభించారు.ముందుగా ప్రముఖ వ్యాపారవేత్త పాబోలు బాబురావు జ్యోతి ప్రజ్వలన చేసారు.ఈ జ్యోతి ప్రజ్వలన కార్యక్రమములో వైశ్యరాజు జ్యూయలర్స్ చైర్మన్- వైశ్యరాజు ఫల్గుణరాజు,తుని షోరూము నిర్వాహకులు నారాయణరావు పాల్గొన్నారు.అనంతరం సోము దుర్గాప్రసాద్ మొదటి కొనుగోలును చేసారు. ఈ సందర్భంగా వైశ్యరాజు జ్యూయలర్స్ మేనేజింగ్ డైరక్టర్ వైశ్యరాజు భద్రగిరి రాజు మాట్లాడుతూ,పారిశ్రామిక ప్రాంతమైన కాకినాడ లో మా షోరూమును ఎప్పటి నుంచో ప్రారంభించాలని అనుకున్నామని . అందునా ఈ పండుగ మాసములో ప్రారంభించడం చాలా సంతోషమని అన్నారు.అలాగే ప్రారంభోత్సవ ఆఫర్ గా అన్ని రకాల 22 క్యారెట్ బంగారు ఆభరణాలును ఫ్లాట్ 6% తరుగు కే ఆభరణాలును పొందవచ్చునని అలాగే సంక్రాంతి ఆఫర్ గా సాదారణ వెండి వస్తువులపై తరుగు లేదు, మజూరి లేదు. జిఎస్టీ నీ కూడా మీతరుపున మేమే చెల్లిస్తామని అదనంగా కేజి వెండి వస్తువుల కొనుగోలుపై కేజి కి 10,000/- వరకు తగ్గింపు పొందవచ్చని ప్రతి ఒక్కరూ షోరూముకి విచ్చేసి,మా ప్రత్యేకమైన డిజైనరీ కలెక్షన్లను ఎంపిక చేసుకొని,ఈ ఆఫర్ ని వినియోగించవలసిందిగా కోరారు . ఈ కార్యక్రమములో సంస్థ డైరక్టర్లు వైశ్యరాజు నరేష్ రాజు,వైశ్యరాజు కిరణ్ కుమార్ రాజు పి. వెంకట నాగ సూర్య పున్నయ్య, పి.వెంకట సింహాచలం ,గుల్లపూడి నందూ, పేకెటి ఈశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# రత్నగిరిపై పలు విభాగాల తనిఖీ

**భక్తుల సౌకర్యాలు ఏర్పాట్లు పై ఈవో ఆరా**



అన్నవరం, పెన్ పవర్, జనవరి 8 : అన్నవరం కొండపై భక్తులకు అధికారులు కల్పిస్తున్న సౌకర్యాలు ఏర్పాట్లపై ఈవో సుబ్బారావు బుధవారం పలు విభాగాలను తనిఖీ చేశారు. భక్తులకు విఐపి లకు సమాచారం అందించడంలోనూ సౌకర్యాలు కల్పించడంలోనూ కీలక విభాగంగా పనిచేసే రిసెప్షన్ కార్యాలయాన్ని ముందుగా పరిశీలించారు. కొండపైన ఆయా ప్రదేశాలలో భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన సమాచారం తెలిపే ఫ్లెక్సీలను పరిశీలించారు. తూర్పు రాజగోపురానికి ఎదురుగా ఉన్న ఆయుష్య హోమం మంటపాన్ని ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. దేవస్థానంలో నిర్వహిస్తున్న ప్రత్యేక పూజలు హోమాలు సేవలు వ్రతాలు వంటి కార్యక్రమాలకు సంబంధించి భక్తులు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. స్వామివారి వ్రతం, ప్రసాదం, కళ్యాణం టికెట్ల విక్రయాల కౌంటర్లను పరిశీలించి మరింత సమాచారం భక్తులకు అందేలా చర్యలు చేపట్టాలన్నారు. ఇంజనీరింగ్ అధికారులు రామకృష్ణ ,నూకరత్నం, రాంబాబు, సహాయ కార్య నిర్వహణ అధికారి కొండలరావు ,డివిఎస్ కృష్ణారావు తదితరులు ఉన్నారు.

# మునీశ్వరమ్మ కుటుంబ సభ్యులకు ముద్రగడ సంతాపం.



ఆలమూరు, పెన్ పవర్, జనవరి 08:ఆలమూరు ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్పర్సన్ చల్లా మునీశ్వరమ్మ మృతి పట్ల మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం సంతాపం వ్యక్తం చేసి ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాతృవియోగంతో ఉన్న మునీశ్వరమ్మ కుమారులు చల్లా ప్రభాకర్ రావు నానాజీ,భూషణం లను ఓదార్చి పరామర్శించారు. ఆయన వెంట కెవివి సత్యనారాయణ, జి లక్ష్మణ్ బాబు, జి స్వామి,చల్లా సత్యనారాయణ, పి నాగబాబు,రామానుజునుల శేషగిరిరావు,చల్లా సుధీర్,డిపి రావు,చల్లా వెంకటేశ్వరరావు, కోపనాతి శ్రీనివాస్, ఎలుగుబంట్ల బూరయ్య, భాస్కరరావు,సిరిగినీడి పట్టాభి, వీర్రాజు,పురుషోత్తం వీర్రాజు, అప్పారావు,వెంకట రెడ్డి, కిరణ్,సుబ్రహ్మణ్యం కనకయ్య, వొట్టి శ్రీను, రాజు, వీరబాబు ఉన్నారు.

# ఉచితంగా కళ్ళజోళ్ళ పంపిణీ



ఆలమూరు, పెన్ పవర్, జనవరి 08:ఉమెన్ డెవలప్మెంట్ ట్రస్ట్ అధ్వర్యంలో ఇటీవల బడుగు వానిలంకలో నిర్వహించిన వైద్య శిబిరంలో భాగంగా కళ్లజోళ్లు అవసరమైన 45 మంది రోగులకు బుధవారం ట్రస్ట్ చైర్మన్,ఆలమూరు కోర్టు ఏజీపీ బూసి విద్యాప్రసన్న ఆధ్వర్యంలో వారందరికీ ఉచితంగా కళ్ళజోళ్ళు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఈదల సత్యనారాయణ మూర్తి (సత్తిబాబు) వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో పాలూరి గోవిందు, ముప్పిరి వెర్రియ, దిడ్డి రాము గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఎస్బిజి తిలక్ బాబు కు ఈసీఈ విభాగంలో పీహెచ్డీ డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు



కాకినాడ. పెన్ పవర్ జనవరి 8 :జేఎన్టీయూకే నిపుణుల బృందం సిఫార్సు మేరకు ఎస్ బి జి తిలక్ బాబు సిద్ధాంత వ్యాసం డెవలప్మెంట్ అండ్ పెర్ఫార్మన్స్ ఎవల్యూషన్ ఆఫ్ ఇమేజ్ ఫోరెన్సిక్ ఆల్గోరిథమ్స్ జేఎన్టీయూకే అధికారులచే ఆమోదముద్ర పొందినది. ఈయనకు పిహెచ్డి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ (ఈసీఈ) విభాగంలో లభించింది. నరసారావుపేటలోని జెఎన్టియుకె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ నరసరావుపేట (యుసిఈఎన్) ప్రిన్సిపాల్ అండ్ ఈసీఈ విభాగం ప్రొఫెసర్ డాక్టర్ సిహెచ్ శ్రీనివాసరావు ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# పారిశుధ్య నిర్వహణలో నిర్లక్ష్యం వద్దు

**మూడో సర్కిల్‌లో పర్యటించిన కమిషనర్ భావన**



కాకినాడ.పెన్ పవర్ జనవరి 8 :పారిశుధ్య నిర్వహణలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించవద్దని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ భావన పారిశుధ్య సిబ్బందికి సూచించారు.పారిశుధ్య నిర్వహణ పనుల పర్యవేక్షణలో భాగంగా బుధవారం ఉదయం కమిషనర్ మూడో సర్కిల్‌లోని ఏడు, ఎనిమిది డివిజన్లలో పర్యటించి, అక్కడ జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆదిత్య మహిళా డిగ్రీ కళాశాల రోడ్డులో చెత్త సేకరణ పనులు ఎలా జరుగుతున్నదీ ఆరా తీశారు. చెత్త సేకరణ వెహికల్స్ లేట్‌గా రావడాన్ని గమనించిన కమిషనర్ ఆ సిబ్బందిని ప్రశ్నించారు. సకాలంలో విధులు చేపట్టాలని సూచించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. కమిషనర్ వెంట ఎంహెచ్ఓ డాక్టర్ పృథ్వీచరణ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు తదితరులు ఉన్నారు.

